


## జాతీయ పంచాయతీ ఉత్తమ అవార్డులకు సమాచార సేకరణ

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** యాచారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీ అవార్డులకు 29 ప్రభుత్వ శాఖల సమగ్ర సమాచారం సేకరణలో భాగంగా ఎంపిడివో విజయలక్ష్మి 24 గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయితీరాజ్ అవార్డులకు సంబంధించిన విషయ సేకరణలో 9 విషయాలపై సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. 150 ప్రశ్నలు అందులో పొందుపరిచారని, అందులో చాలా సబ్జెక్టులు అందలేదని ఆయా శాఖల అధికారులు సోమవారంలోగా అందించాలని గుర్తు చేశారు. ఎంపీవో ఉమారాణి, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

## నీటి కాలువలో పడి యువకుడి మృతి

**మేడ్చల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** నీటి కాలువలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల్ జిల్లా చెన్నూర్ గ్రామానికి చెందిన దిలీప్ (20) జీడిమెట్ల శాపూర్‌నగర్‌లోని మణికంఠ ప్రవైట్ హాస్టల్‌లో నివాసముంటూ ఎక్కడ పని ఉంటే అక్కడ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో సిద్ధిపేట్ జిల్లా, ములుగు మండలం, బస్వాపూర్ గ్రామంలోని ఫ్లిప్‌కార్ట్ గోదాములో పనికని ఈ నెల 7న వెళ్లిన అతను అక్కడ పని నచ్చకపోవడంతో ఉదయం పది గంటలకు పని నుంచి వెళ్లిపోయాడు. ఆ రోజు నుంచి కనపడని అతను ఆదివారం ఉదయం మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ పంచాయతీ అనుబంధ గ్రామమైన దొంగలగుట్ట తండా శివారులోని కాళేశ్వరం ప్రాజెక్టు నీటి కాలువలో శవమై తేలాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసలు మృతదేహన్ని స్థానికులసహాయంతో వెలికి తీసి పరిశీలించి దిలీప్‌గా గుర్తించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ


మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

**మేడ్చల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆదివారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను మేడ్చల్‌లో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జుమా మజీద్ నుంచి ర్యాలీ ప్రారంభించి పలు వీదుల గుండా జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రపంచానికి శాంతి సందేశం అందించిన మహానీయులు మహమ్మద్ ప్రవక్త అని పలువురు ముస్లిం సోదరులు ఈ సందర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలోముస్లింలు పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, అక్టోబర్09, ప్రభాతవార్త:** మహ్మాద్ ప్రవక్త జన్మదినం పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో ముస్లీం సోదరులు మిలాద్-ఉన్-నబి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మసీదుల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శనివారం రాత్రి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు, జాగరణలు చేశారు. జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి మాసూమ్, ఆధ్వర్యంలో లౌడ్ స్పీకర్‌లు ఏర్పాటు చేసుకుని ఆదివారం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. భారీ వాహనంపై మక్కా నమూన శకటాన్ని ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. ర్యాలీలో పెద్దలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎస్సి,ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ పత్యనాయక్, ఎంపిటిసి దోనాదుల కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్ రమేశ్‌నాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, నరేందర్‌నాయక్,అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్, వస్పుల సాయిలు, పూసలి భాస్కర్‌లు ముఖ్య అతిథులుగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మసీదు కమిటీల అధ్యక్షులు గౌస్ మైనోద్దిన్, ఖాదర్‌ఖాద్రి, జబ్బార్, నహీమ్, అఫ్జల్, జానీపాష, కలీమ్, అఫీజ్, అజీమ్, పిఆర్ఓ పాష, జహంగీర్, చాంద్, జహంగీర్, రజాక్, ఖుద్దూస్, ఖాజా, మజీద్, బాబా, అక్రమ్, మూసా, షోయబ్, సోహెల్, ఇమ్రాన్, అలీమ్, గౌస్, అసద్, అంజుం, సమీర్, అజ్గర్, ఇస్మాయిల్, షబ్బీర్, ఇర్షాద్, అహ్మాద్, రఫీఖ్, యూసుఫ్, అన్వర్, ఫిర్దోస్, అక్బర్, జునేద్, అర్ఫాత్ తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్,అక్టోబర్ 9ప్రభాతవార్త :** మిలాద్ ఉన్ నబీ(మొహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం)ను పురస్కరించుకొని ముస్లీం సోదరులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఆదివారం కొడంగల్ పట్టణంలోని జామే మసీదు నుంచి నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి ర్యాలీలో పాల్గొని ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి,సౌబ్రాతృత్వాలను సోదరబావాన్ని బోధించారని ఆయన చూపిన సన్మార్గంలో పయనిస్తు ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్దించాలన్నారు.మొహ్మద్ ప్రవక్త జీవితాన్ని సూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తు వారి బోదనలను సార్దకం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ముస్లీం మతపెద్దలు ఎస్.ఎం.గౌసన్,ఎస్బి.గుల్షన్,అఫీస్ రషీద్ సాబ్,సయ్యద్ అన్వర్, అబ్దుల్‌కరీం, ఎండీ.షాకీర్, ఫీరోజ్‌ఖాన్, రహిమత్‌ఖాన్ తదితరులు మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు.మొహ్మద్ ప్రవక్త చరిత్రలో సున్ని ముస్లీంలతో మొదటి ఉత్సవాలు 12వ శతాబ్దం సిరియాలో నూరోద్దిన్ అద్వర్యంలో జరిగినట్లు పేర్కొన్నారు.మీలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని 12 రోజుల పాటు మసీదుల్లో మొహ్మద్ ప్రవక్త ప్రాశస్త్రాన్ని, జీవిథగాధ, జీవనశైలిని వివరించారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని స్దానిక జామే మసీదుతో పోలీసుస్టేషన్ సమీపంలోని మహిబుసుబాని దర్గాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి దర్గాలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.కాగా స్దానిక సీఐ శంకర్‌తో పాటు ఎస్సై రవిగౌడ్‌లను ముస్లీం సోదరులు సనామ్మనించారు. కార్యక్రమంలో ముస్లీం సోదరులు సర్ఫరాజ్ హుస్సేన్,ఏకే.యుసుఫ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు


కొడంగల్‌లో మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో మాట్లాడుతున్న ముస్లీం సోదరులు

## రక్షిత కౌలుదారులకు వెంటనే పట్టాలివ్వాలి

### వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని సింగారం, తాటిపర్తి, కుర్మిద, నంది వనపర్తి గ్రామాల్లో సర్వే నెంబర్ 148 నుండి 266లో 1400 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న 500 మంది రక్షిత కౌలుదారులకు ప్రభుత్వం సర్వే చేసి వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య డిమాండ్ చేశారు. ఆలయ ఈవో ప్రవీణ్‌కుమార్ విడుదల చేసిన పేపర్ ప్రకటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఓంకారేశ్వర దేవాలయ భూములు సర్వే చేసి కమిటీ వేసి ఆ కమిటీ ఆధారంగా కొత్త కౌలును నిర్ణయించిన తరువాత రైతులు కౌలు చెల్లించాలన్నారు. నాలుగు గ్రామాల పరిధిలో ఉన్న మిగులు భూములను దేశానికి సా వ్రతంత్ర్యం రాక ముందు నుండి రక్షిత కౌలుదారులు సాగు చేస్తూ బావులు తవ్వి భూములను అభివృద్ధి చేసి రక్షించారని తెలిపారు. 1950లో భూ చట్టం వచ్చిన తరువాత అప్పట్లో సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు రక్షిత కౌలుదారి చట్టం ప్రకారంగా 37ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. మరి కొంత మందిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి రికార్డుల్లో పేర్లు నమోదు చేశారు. 37ఏ సర్టిఫికెట్ ప్రకారంగా 38ఈ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా భూ యజమానులు చదువు రాని రక్షిత కౌలుదారులను మోసం చేసి దొంగ పత్రాలు సృష్టించి 1953లో 53/9 ద్వారా ఓంకారేశ్వర దేవాలయం పేరున దానం ఇచ్చినట్లు దొంగ పత్రాలను సృష్టించారు తప్ప దేవుని పేర రిజిస్ట్రేషన్ గానీ పట్టా గానీ ఈనాం గానీ లేదని ఆరోపించారు. కౌలు రైతులను మోసం చేసి దేవుని పేరు చెప్పి నాలుగు తరాల నుండి శిస్తులు వసూలు చేసి రక్షిత కౌలుదారులను నిలువునా దోపిడి చేశారన్నారు. ఈవో ఇచ్చిన ప్రకటన చూస్తుంటే రైతులను మరోసారి రక్షిత కౌలుదారులను మోసం చేసేందుకు సిద్దమైనట్లు ఉందన్నారు. రక్షిత కౌలుదారులు సాగు చేస్తున్న భూములపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని లేని పక్షంలో భవిష్యత్‌లో అనేక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్


నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**మొయినాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఎస్సిమోర్చ ప్రధానకార్యదర్శిగా బంటు జ్ఞానేశ్వర్‌ను నియమించారు. ఆదివారం తూర్కెంజాల్‌లో వాల్మీకి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా దళితమోర్చ ప్రధానకార్యదర్శిగా మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బంటు జ్ఞానేశ్వర్‌కు నియమకపత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధానకార్యదర్శి బాధ్యతను అప్పజెప్పిన భారతీయ జనతపార్టీకి,బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి, ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్య క్షులు బాషకు కృతజ్ఞతలు తెలుపుతూ మొయినాబాద్ మండలంలో నాయొక్క ఎదుగుదలకు సహకరించిన బీజేపి నాయకులకు, రాష్ట్ర నాయకులు కంజేర్ల ప్రకాష్‌కు మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌కు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలియజేశారు. బిజెపి ఎదుగుదలకు నా శక్తికి మించి శ్రమిస్తానని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర


శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఎదులాబాద్ రోడ్డులోని నాగులమ్మ-మహంకాళీ అమ్మవారి ఆలయం వద్ద దసరా సందర్భంగా శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి వేడుకలు వైభవంగా జరిపారు. దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన గుర్రపుబగ్గీపై ఊరేగించారు. మండపం వద్ద అమ్మవారికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. ఆక్షణీయమైన రంగురంగుల లైటింగ్‌తో వివిధ బ్యాండ్ మేళాలు, డప్పు వాయిద్యాలు, డోలు శబ్దాలు, బోనాలు, కళాకారుల ప్రదర్శన, యువకుల నృత్యాలు, యువతుల బతుకమ్మ ఆటపాటలు, ఆర్‌కేస్ట్రా బృందం పాటల మధ్య అమ్మవారి ఊరేగింపు నిర్వహించగా పెద్ద సంఖ్యలో జనాలు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. నాగులమ్మ వద్ద నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఎదులాబాద్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం, బస్‌టెర్మినల్, రైల్వేగేటు, మాధవరెడ్డి వంతెన, బాలాజీనగర్ మీదుగా కొనసాగింది. బాలాజీనగర్‌లోని చిన్నచెరువులో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శనను సెల్‌పోన్‌లో చిత్రీకరించేందుకు యువకులు పోటీపడ్డారు. ఎదులాబాద్ రోడ్డులో గత పది రోజులుగా నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు, లైటింగ్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, మేడ్చల్ జడ్పీఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ సమన్వయకర్త తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, పిఎంసీ అధ్యక్షులు తుంగతురి రవి, పోచారం అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ ఎంపిటిసి సగ్గు అనిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పల్లె బాబురావుగౌడ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, కార్తీక్‌యాదవ్‌తో పాటు పలువురు హైదరాబాద్‌కు చెందిన అమ్మవారి భక్తులు, వివిధ పార్టీ కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులను నిర్వహకులు ముత్యాలుయాదవ్ శాలువాలతో సన్మానించారు.

## సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ

**మేడ్చల్, అక్టోబర్ 9. ప్రభాతవార్త :** సెల్‌ఫోన్ దుకాణంలో చోరీకి పాల్పడి నగదు, సెల్‌పోన్‌లను దోచుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి చెందిన పద్మారావు అదే గ్రామంలోని రైల్వే స్టేషన్ వద్ద సెల్‌ఫోన్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని నడిపించుకుంటున్నాడు. ఈ నెల 8న రాత్రి 9 గంటలకు దుకాణాన్ని మూసి వెళ్లిన అతను ఆదివారం ఉదయం వెళ్లి దుకాణాన్ని తెరువగా దుకాణ రేగులు తొలగించి ఉండి లోపల వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. దుకాణంలో ఉన్న రూ 40 వేల నగదు, 5 సెల్‌ఫోన్‌లు, 5 బ్లూటూత్‌లు దొంగిలించబడ్డాయి. ఈ మేరకు బాదితుడి పద్మారావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

## వామ్మో...బూతు పురాణం..

### -నెట్టింట వైరల్ అవుతున్న మోమిన్‌పేట్ పీఏసీఎస్ చైర్మన్ బూతు పురాణం

### -పార్టీ జెండా దిమ్మె నిర్మాణంలో బీజేపీ కార్యకర్తపై తిట్ల దండకం

**వికారాబాద్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** అధికార పార్టీ నాయకుడి బూతు పురాణం వింటే చెవులు మూసుకోవాల్సిందే. భార్య, భర్తలు ఇరువురు ప్రజా ప్రతినిధులు కావడంతో భర్తయే రెండు బాధ్యతలను నిర్వహిన్నాడు. జెండా దిమ్మె నిర్మాణం విషయంలో గ్రామ స్థాయి బీజేపీ నాయకుడికి ఫోన్ చేసి తిట్ల దండకం గుప్పించాడు. ఈ ఫోన్ కాల్ రికార్డు నెట్టింట వైరల్ అవుతుంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే..బీజేపీ పార్టీ నేత, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ చేపట్టిన ప్రజా గోస...బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమం మోమిన్ పేట మండలంలో పర్యటించ ంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమం ఉంటుందని పార్టీ సీనియర్ నాయకులు గ్రామ స్థాయి నాయకుడైన వెంకటేశంకు తెలియజేశారు. దీంతో గ్రామ కార్యదర్శి అనుమతితో బీజేపీ జెండా దిమ్మె నిర్మించేందుకు సామాగ్రిని వెంకటేశం అక్కడ ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నవనీత భర్త అయినటువంటి మోమిన్‌పేట్ పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి బీజేపీ నాయకుడు వెంకటేశ్‌కు ఫోన్ చేసి బూతులు తిట్టారు. బీజేపీ జెండా దిమ్మె నిర్మించుకోవడానికి గ్రామ కార్యదర్శి అ ుమతి ఇచ్చారని బిజెపి కార్యకర్త వెంకటేశ్ ఎంత చెప్పినా వినిపించుకోకుండా నానా బూతులు తిట్టాడు. ఈ ఫోన్ కాల్ రికార్డును సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్స్యాప్ లలో వెంకటేశం పోస్టు చేయడంతో పాటు బీజేపీ పార్టీ సీనియర్ నాయకులకు వినిపించాడు. దీంతో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున గ్రామానికి వెళ్ళి బీజేపీ జెండా దిమ్మె నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ విషయమై బీజేపీ నాయకులు, కార్యకర్తలు నెట్టింట టీఆర్ఎస్ నేతలను ఏకిపారేస్తున్నారు. ఈ విషయమై మాజీమంత్రి బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఆరా తీయడంతో సమస్య పెద్దదిగా కాకుండా ఉండేందుకు బీజేపీ దిమ్మెను నిర్మించుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తి లేదని జిల్లా బీజేపీ నాయకులు హెచ్చరిస్తున్నారు. అధికారం ఉంది కదా అని క్రింది స్థాయి కార్యకర్తలను చులకన చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, ఏ పార్టీలో ఉన్న క్రమశిక్షణ అవసరమని, అప్రజాస్వామికంగా కిందిస్థాయి కార్యకర్తలను బూతులు తిట్టడం సరైన పద్దతి కాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానంద్‌రెడ్డి హెచ్చరించారు.

## రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం

### - రాష్ట్ర బీసీ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 9, (ప్రభాతవార్త) :** ఎన్నో సంవత్సరాలు నుంచి బీసీ వర్గాలు అన్ని రకాలుగా అణచివేతకు గురవుతూన్నరని, బీసీల అభివృద్ధి జరగాలంటే రాజ్యాధికారం ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమని రాష్ట్ర బీసీ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ కులాల సమగ్ర అభివృద్ధికి రాజ్యాధికారం ఒక్కటే పరిష్కారామని, రాజ్యాధికారమే ల్యోంగా బీసీలంతా కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు పల్లకి మోసిన బీద బీసీ ప్రజలు రాబోయే రోజుల్లో పల్లకి ఎక్కడమే తమ లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. మన ఓటు మనకే అనే నినాదంతో బలహీన వర్గాల ప్రజలు ఓటు చైతన్యం పొంది ఆత్మసాక్షిగా ఓటును సద్వినియోగం చేసుకున్న రోజే బీసీ రాజ్యాధికారం సఫలమవుతుందని ఆయన అన్నారు. కృష్ణాజీ, మానపాటి ప్రదీప్, కుమారస్వామి, జగదీష్, నర్సింలు, రాజు, సంతోష్, రమేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.


సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

### బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్

**వికారాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మహనీయుల జీవితాల ు ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవి న్యూ అధికారి అశోక్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువల ు సమాజానికి అందించారని తెలిపారు. హిందూ ధర్మ శాస్త్రంలో చాలా ప్రాచీనమైన రామాయణ గ్రంథం రచించిన మహాకవి వాల్మీకి అని, ఆయన జీవితం సైతం మనందరికీ ఆదర్శ ప్రాయం అని అన్నారు.జిల్లా రెవి న్యూ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ, రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు అదికవి వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.మన్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, ఎంపీపీ చంద్రకళ, జిల్లా వె ుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి ఉపేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ, బీసీ సంఘం సభ్యులు అశోక్, అంజయ్య, నాగేష్, పాండు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగ ఆయన చిత్రపటానికి జిల్లా అధికారులు ఝున్సీ రాణి, బలరామరావులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో శ్రీమహర్షి వాల్మీకి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మేడ్చల్ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. జిల్లా బిసి అభివద్ధి అధికారి టి.ఝున్సీ రాణి, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావులు పాల్గొని శ్రీమహర్షి వాల్మీకి సేవలను కొనియాడి స్మరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కలెక్టరేట్ ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారులు



బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## బీమా చెక్కు అందజేత

**మాడ్గుల,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల బైక్ ప్రమాదంలో మృతిచెందారు. రమేష్ టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో అయనకు మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును కల్వకుర్తి శాసన సభ్యులు గుర్కజైపాల్‌యాదవ్ రమేష్ భార్య రజితకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కార్యకర్తలు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాల తీకృష్ణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, కలకొండ ఎంపీటీసీ సభ్యులు ఏమి రెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి, బక్కయ్య, చంద్రయ్య, ధర్మారెడ్డి, ఆరోగ్యరెడ్డి, అచ్చయ్య, చాలమందగౌడ్, సుబ్బయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తికి జైపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**మాడ్గుల,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రాతానికి కేంద్ర మాజీ మంత్రీ జైపాల్‌రెడ్డి అభివృద్ధి శూన్యం అని కల్వకుర్తి అభివృద్ధి సాధన కమిటీ ప్రధానకార్యదర్శి, ఆర్కపల్లి ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడు అన్నారు. కల్వకుర్తి శాసన సభ్యులుగా నాలుగు పర్వాలు ప్రజలు అవకాశం కల్పించడంతోపాటు జాతీయ రాజకీయాలోకి వేళ్లేందుకు కల్వకుర్తి ప్రజలు అవకాశం కల్పించారని అయన అన్నారు. జాతీయ రాజకీయలలో కీలకనేతగా ఉన్న కల్వకుర్తి అభివృద్ధికి ఇసమంతకుడ సహాయ పడలేదని విమర్శించారు. కల్వకుర్తి అభివృద్ధికి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఎంతగానో దోయపడ్డారని ఆయన గుర్తుకు చేశారు. కల్వకుర్తితో 220కేవి విద్యుత్ సబ్‌స్టేషన్, ఆర్టీసీడిపో, సుద్దకల్ వంతేనానిర్మాణం వంట్టి పలు అభివృద్ధి పనులు చేసింది దాస్ అని అన్నారు. మహబుబ్‌నగర్ జిల్లాలో ప్రైవేట్ సర్విస్‌లను రద్దుచేసి ఆర్టీసీ బస్సులను పరిచయం చేసిన ఘనత చితరంజన్‌దాస్‌దే అన్నారు. రేవంత్‌రెడ్డి తన బంధువు జైపాల్‌రెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతన సాదించారనడం సిగ్గుచేటన్నారు. ఆ పథకానికి ఆయన పేరు పెట్టాలని అనడం మూర్ఖత్వంమన్నారు. జైపాల్‌రెడ్డి అనుచరులు చిత్తరంజన్ దాస్‌ను విమర్శిస్తే బడుగు, బలహీన వర్గాలు ఊరుకోరన్నారు. కల్వకుర్తికి ప్రాతానికి జైపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చేచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్యార మహేందర్, సీత వెంకటేశ్, ఏర్పుల శేకర్, కొల్కులపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ పోస్టర్ విడుదల



గోడ పత్రికను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 9, (ప్రభాతవార్త):** బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం అక్టోబర్ 14న విజయవాడలో నిర్వహించనున్న 24వ జాతీయ మహాసభల భహిరంగ సభ గోడ పత్రికను సీపీఐ నాయకులు ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఈ భహిరంగ సభలో బీజేపీ మినహా ఇతర పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు విదేశి కమ్యూనిష్టు ప్రతినిధులు సభలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో సభకు తరళి వెల్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, లింగం, మంజుల, ప్రభాకర్, అనిల్, చెన్నయ్య, నందు, యాదయ్య, సుధాకర్, పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ఆదర్శ ప్రాయుడు



వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 9, (ప్రభాతవార్త):** రామాయణం మహా గ్రంథాన్ని రచించి విలువలతో కూడిన జీవితాలగాథను అందించిన వాల్మీకి మహర్షి మనందరికి ఆదర్శప్రాయుడని వాల్మీకి సంఘం నేతలు కొనియాడారు. ఆదివారం మండలంలోని పెద్ద ఎల్లిచర్ల, ఎల్కగూడ, లాల్‌పహాడ్ తదితర గ్రామాల్లో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రామాయణంలో మానవాళి జీవన విధానాలు అవలంబించాల్సి న పద్ధతులు, ఖర్మలు కల్లకు అద్దినట్టు చూపించిన వాల్మీకిని మనందరం ఆధర్శంగ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూపాలచారి, అరుణమ్మ, వాల్మీకి యుత్ అధ్యక్షుడు యాదయ్య, శ్రీశైలం, విశ్రాంత ఉపాధ్యాయుడు రాములు, అరవింద్‌రెడ్డి, నర్సింహులు, యాదిరెడ్డి, వేణుగోపాల్, మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శనహవనం..వార్షికోత్సవ పూజలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో ఆదివారం సుదర్శనహవనం 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో లోకకళ్యాణార్థం గత 8 సంవత్సరాలుగా తిరువడందం పోరెత్తి వంశపారంపర్యఆలయ ధర్మకర్తలు ప్రతినెలా సుదర్శన హోమం ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం ఆలయంలో అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య ఉదకశాంతి, అంకురార్పణం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పూలు, పండ్లు, నైవేధ్యం సమర్పించారు. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి భక్తి, శ్రద్దలతో హవనంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు నిర్వహకులు తీర్థప్రసాదాల వితరణ గావించి అన్నసంతర్పణ చేశారు. ఆలయ ధర్మకర్తలు టిపి. లక్ష్మణాచారీ, శేషాచారీ, పురుషోత్తంచారీ, వెంకటాచారీ, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో ప్రజాధనం లూటీ

## అధైర్యపడోద్దు.. అండగా ఉంటా : వీర్లపల్లి



కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ అక్టోబర్9,ప్రభాతవార్త :** ఆచరణ సాధ్యం కాని పథకాల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న టిఆర్ఎస్=బిజెపి పార్టీలను నమ్మోద్దని వారి బెదిరింపులకు భయపడోద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ ఆదివారం కార్యకర్తలను కలిసి దిశనిర్దేశం చేస్తూ ధైర్యం నూరిపోశారు. దసరా పర్వదినాలలలో కలవని కార్యకర్తలను ఊరూర తిరిగి వారిని కలిసే కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలంలోని తాళ్లగూడను సందర్శించి కార్యకర్తల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసర వస్తు ధరలు ,డిజిల్ ,పెట్రోల్, గ్యాస్‌ధరలు పెరిగి సామాన్యుల నెత్తిన మోయలేని భారం పడిందని ,బ్రతకటం కష్టమైందని మహిళ కార్యకర్తలు వీర్లపల్లి ముందు గోడు వెల్లబోసుకున్నారు. తెలంగాణ వస్తే పిల్లలకు ఉద్యోగాలు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పంట రుణమాఫి చేసి బంగారు తెలంగాణ చేసి బ్రతుకులు మారుస్తామన్న కెసిఆర్ ఉన్న భూములు గుంజుకుంటూ బతుకులను చీకటి చేస్తున్నారని వాపోయారు. మహిళల ఆవేదనను స్పందిస్తూ శంకర్ మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. కాంగ్రెస్ పార్టీ అని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ కోసం ఆత్మబలిధానాలు చేసిన విద్యార్థులు త్యాగాలను చూసి ఎఐసిసి ఆధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రమిచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే బతుకులు మారుతాయన్నారు. గరబీ హటావో పథకం ద్వారా నిలువ నీడలేని వారికి కూడు, గూడు, గుడ్డనిచ్చి జీవితాలకు వెలుగునిచ్చింది. కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తూ ,ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని కాబోయే భావి ప్రధాని రాహుల్ గాంధీకి భారీ ఎత్తున స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు, ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుచ్చయ్య, సాములయ్య, తాళ్లగూడ కృష్ణ, రాములు, ప్రవీణ్, అమృత, అంజమ్మ, అండాలు, భాగ్యమ్మ పాపయ్య, గూడూరు దయానంద్, రాందాసు, ఆంగోతు శ్రీను, వెంకట్‌రెడ్డి, దయాకర్, మహేందర్, శ్రీను పాల్గొన్నారు.

# నందిగామలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలి

**నందిగామ అక్టోబర్9,ప్రభాతవార్త :** పారిశ్రామిక పరంగా, రియల్ ఎస్టేట్ పరంగా దిన దిన అభివృద్ధి చెందుతున్న నందిగామ మండల కేంద్రంలో అన్ని డిపోల ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, ఆదివారం షాద్‌నగర్ ఆర్టిసి డిపో మేనేజర్ సురేఖకు విజ్ఞప్తి చేశారు. ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో భాగంగా నందిగామ మహాత్మాగాంధీ చౌరస్తా వద్ద కళాకారులచే ఆర్టిసి సేవలపై ఆటపాటలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ....కొత్తగా ఏర్పడిన నందిగామ మండల కేంద్రంలో ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగకపోవడంతో విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, రైతులు కార్మికులు, వ్యాపారవెత్తలు, పారిశ్రామిక యాజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్వరమే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపెలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిపో మేనేజర్ మాట్లాడుతూ....నందిగామ ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిపేలా జిల్లా ఆర్టిసి ఉన్నతాధికారులతో మాట్లాడుతామన్నారు. ఆర్టిసి ప్రయాణం సుఖవంతం, సురక్షితమన్నారు. ఆర్టిసిలో ఇన్సురెన్సుతో పాటు సౌకర్యవంతమైన విలాస యాత్రలకు రాయితీ కల్పిస్తున్నారన్నారు. ప్రైవేట్ వాహనాలను, ఆశ్రయించి ఇబ్బందులు పాలు కావొద్దని, ప్రతి ఒక్కరూ ఆర్టిసి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆర్టిసి సేవలపై కళజాత బృందం నిర్వహించి ప్రదర్శన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఎర్రగారి రమేష్, తుప్పుడు కిష్టయ్య, గ్రామస్థులు కళాజాతి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలవద్దకు ఆర్టిసి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ,తదితరులు



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్

## పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఆలయాలు మానసిక ఉల్లాసానికి, ప్రశాంతతకు దోహదపడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతుందని జ్ఞాన సరస్వతి ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో పునర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంది వనపర్తి దేవాలయాల పునర్నిర్మాణంతో ఆలయాలకు నిలయంగా మారిందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఆలయాల నిర్మాణాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గుర్తు చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలంటే ఆలయాల పునర్నిర్మాణం జరగాలని, అందులో యువత భాగస్వాములు అయితే సమాజంలో ఐక్యత, సామూహిక సమిష్టి కృషి జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థులు యువతకు జ్ఞాన సరస్వతి ఆలయం ద్వారా విద్యను అభ్యసనలో వ్యయానికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండాలని గతంలో 101 కొబ్బరికాయలు కొట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పెద్ద చెరువు అలుగు పారుతున్న సందర్భంగా 1000 కొబ్బరికాయలతో హారతి పలకనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామనాథం, గ్రామస్తులు గోగికర్ రమేష్, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, కాలే యాదయ్య, ఆంజనేయులు, అలెగ్జాండర్, యాదగిరి, అనిల్‌కుమార్, క్రాంతి, గ్రామస్తులు శ్రీశైలం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న నారాయణరెడ్డి

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు మృతి చెందడంతో భాదిత రజాక్, ఖాశిం, హుస్సేన్ కుటుంబాలను మాజీ సర్పంచ్ బొక్క నారాయణరెడ్డి పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా రిటైర్డ్ లైన్ ఇన్‌స్పెక్టర్ దార అంజయ్య రూ. 5111లను అందజేశారు. భాదిత కుటుంబాలకు అండగా ఉండాలని గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామస్తులకు సూచించారు. భాదిత కుటుంబాలు భాద నుండి మెల్లిగా బయటకు వచ్చేలా ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు దార దశరథ, ఎల్లేష్, కూడారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్‌కు ఘన నివాళి

**ఆమనగల్లు, అక్టోబర్09, ప్రభాతవార్త:** కొమురం భీమ్ వర్ధంతి పురష్కరించుకుని ఆమనగల్లు మండల కేంద్రంలో పలువురు ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎస్సిఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ పత్యానాయక్, ఎంపిటిసి దోనాదుల కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు రమేశ్‌నాయక్, సురమళ్ళ సుభాష్, చుక్క నిరంజన్‌గౌడ్, వెంకటయ్య, గుత్తి బాలస్వామి, పూసలి భాస్కర్, భీమయ్య, ఆంజనేయులు, ఈశ్వర్, పరమేశ్, వస్పుల సాయిలు, వెంకటేశ్, మల్లేశ్, రమేశ్, నరేందర్‌నాయక్, ప్రసాద్, శివ, శ్రీను, శ్రావణ్‌లు హాజరై కొమురం భీమ్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## యాచారంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ దళితులకు నిజమైన మూల పురుషులు వాల్మీకి, జాంభవంతుడు లాంటి వారని, కొన్ని రాజకీయ పార్టీలు ప్రస్తుతం తమ స్వార్థం కోసం దళితులను వాడుకుంటూ దళితులను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. చరిత్ర తెలియకుండా మాట్లాడుతూ అనవసరంగా హిందూ దేవుళ్లను కించపరుస్తున్నారన్నారు. నిజానికి హిందూ మతం ప్రారంభమే దళితులతో జరిగిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన జైభీమ్ యూత్ కార్యవర్గం



నూతన ంగా ఎన్నికైన జై భీమ్ కార్యవర్గం

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఆదివారం జైభీమ్ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునా న్నరు. అధ్యక్షులుగా కర్న హరిప్రసాద్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల మధుకర్, కోశాధికారి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, ఆటల కార్యదర్శిగా పంబాల శివాజి, ప్రచార కార్యదర్శిగా భూపతి భరత్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా చెట్టిమళ్ల శ్రీకాంత్, సుభాష్, శివ, రమేష్‌లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా భూపతి దాసు, మరాటి యాదయ్య, బండి అలెగ్జాండర్, తెలగమళ్ల రవి, పంబాల యాదయ్య, మరాటి నర్సింహ, గోరేటి సత్యనారాయణ, శెట్టిమల్ల శాంతయ్యలను ఎన్నుకున్నారు.

## వచ్చే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో బిఎస్‌పి జెండా ఎగువేస్తాం

**-నియోజకవర్గ ఇంచార్జి పల్లాటి రాములు,అధ్యక్షులు గ్యార మల్లేష్**

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** వచ్చె ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఎస్‌పి జెండాను ఎగుదవేయడం ఖాయమని నియోజకవర్గ ఇంచార్జి పల్లాటి రాములు, అధ్యక్షులు గ్యార మల్లేష్‌లు దీమావ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్తాపకులు మాన్యవర్ కాన్షీరాం 16వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కాన్షీరాం పోరాట స్పూర్తితో ప్రజలదు ఏకమై ఆయన అహర్నిషలు శ్రమమించి స్థాపించచిన బిఎస్‌పి పార్టీ వెంట నడవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. వచ్చె ఎన్నికల్లో బిసి అభ్యర్థిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని ఆశాబావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దార యదగిరి, కొద్రు రఘుపతి, కంబాలపల్లి శాంత, గోరటి కుమార్, రజిని, మల్లయ్య, బాబు, కార్తీక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న నాయకులు



సమ్మెలో పాల్గొన్న విఆర్‌ఏలు

## 77వ రోజుకు చేరిన వీఆర్‌ఏల నిరవధిక సమ్మె

**మాడ్గుల,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మాడ్గుల మండల కేంద్రంలో వీఆర్‌ఏలు నిర్వహిస్తున్న సమ్మె 77వరోజుకు చేరింది. ఈసందర్భంగా విఆర్‌ఏ సంఘంనాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేకర్ రావు తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా విఆర్‌ఏలకు హామిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవిందర్‌రెడ్డి, గొడుగు శివకుమార్, పోల్లే యాదయ్య, రాజు, రాధ, లావణ్య, సుహాసిని, విజయ, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకే .. రాహుల్ గాంధీ జోడో యాత్ర

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు**



కార్యకర్తలతో మాట్లాడుతున్న జంగ నర్సింలు

**నందిగామ అక్టోబర్9,ప్రభాతవార్త :** దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చెందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలంతా పాల్గొన్ని ఆయన కృషికి, ఆయన సాహసానికి సంపూర్ణ మద్దతు తెలపాలని నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు కోరారు. ఆదివారం నందిగామ మండలం తాళ్లగుడెం గ్రామంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు... ఈ నెల 29న భారత్ జోడో యాత్ర నందిగామలోకి ప్రవేశిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. దేశ సంపదను ఆదాని, అంభాన్ని వంటి కార్పొరెట్ వ్యాపారవేత్తలకు దోచిపెడుతుందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి సమైఖ్యంగా ఉంచేందుకు రాహుల్ గాంధీ భారీ పాదయాత్రను చేపట్టారన్నారు. పాలనలో తన వైఫుల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అనే పేరుతో జాతీయ పార్టీని తెరపైకి తెచ్చారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదు. కుటుంబ ఆర్థిక అవసరాల కోసమే కెసిఆర్ అధికారాన్ని వాడుకుంటున్నారు.

## అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్పది

**శివసాయి దత్తు**



సాయిబాబా ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ అక్టోబర్9,ప్రభాతవార్త :** అన్ని దానాల్లోకి అన్నదానం చాలా గొప్పదని శంషాబాద్ శ్రీ ధర్మ సాయి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ శివ సాయి దత్తు పేర్కొన్నారు. ధర్మగిరి సాయిబాబా ఆలయంలో ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి గురువారం ఆదివారం భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తున్నదని అన్నారు. పేద ప్రజలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం అందరూ ముందుకు రావాలని కోరారు. ఎంత మందికి ఎన్ని రకాల దానాలు చేసినప్పటికి అన్నదానం చేసిన తృప్తి సంతృప్తి కలగదని అన్నారు. సాయిబాబా ఆశీస్సులతో నిరాటం కంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న భక్తులు కూడా ఇందులో పాలుపంచుకొని బాబా కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

## పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

**శంషాబాద్ అక్టోబర్9,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ పాఠశాలలో 1992 నుండి 1997 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. పాతికి సంవత్సరాల క్రితం ఒకే దగ్గర చదువుకొని ఆడుత పాడుతూ సరదాగా గడిపిన చిన్ననాటి స్నేహితులందరూ 10వ తరగతి పరిక్షల అనంతరం ఎవరికి వారు విడిపోయారు. తిరిగి పాతిక సంవత్సరాలు తర్వాత అనాటి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనాడు చేసిన అల్లరి చిల్లర పనులను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. ఇది జీవితంలో మరిచిపోని రోజని ఇలాంటి సందర్భాలు మనమే తరచుగా సృష్టించుకుని కలిసిమెలసి ఉండాలని ఒకరికొకరు మాట్లాడుతున్నారు. ఆనాటి విద్యార్థులు డి. రవీందర్, టి, రాజు, ఎం. రామిరెడ్డి, వినోద్ కుమార్, మంచర్ల సురేందర్, శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, పద్మ, మమత, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ పూలే జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరణ

**ఆమనగల్లు, అక్టోబర్09, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో అక్టోబర్ 14న నిర్వహించతలపెట్టిన డా. బిఆర్. అంబేడ్కర్, పూలే జ్ఞాన జాతర ప్రచార పోస్టర్‌ను ఆదివారం పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. జాతర ఇంచార్జ్ కేశమల్ల బిక్షపతి ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సిఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ పత్యనాయక్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ప్రజాసంఘాల ప్రతినిధులు కొమ్ము తిరుపతిల ఆధ్వర్యంలో ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. అక్టోబర్ 14న ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో జ్ఞాన జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గౌని నవిన్‌గౌడ్, రాకేశ్, జగన్, గోరటి యాదయ్య, రఘురాములు, వంకేశ్వరం భీమయ్య, కొప్పుయాదయ్య, నర్సింహ్మా, చెన్నయ్య, లండం యాదయ్య, విఠాయిపల్లి రమేశ్, డొక్క పురుషోత్తం, జగన్, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా పెన్షన్ల డబ్బులు పంపిణీ చేసిన ఎంపిటీసి

**బొంరాస్‌పేట్,అక్టోబర్9,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి, వడిచర్ల అనుబంధ గ్రామపంచాయతీలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపిటీసి మంగమ్మ, నారాయణరెడ్డి తెలంగాణ ప్రభు త్వం కోత్తగా మంజూరు చేసిన పెన్షన్ల డబ్బులను లబ్ధిదా రులకు అందించారు. సర్పంచ్ ఉమదేవి, ఎన్నిమీదితాండ సర్పంచ్ డాక్యనాయక్ ఉన్నారు.



కాలనీలను సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ కొండల్ రెడ్డి

## సమస్యలపై ఆరా తీసిన చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని పలు కాలనీల్లో ఆదివారం చైర్మన్ మార్నింగ్ వాక్‌ల్లో భాగంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా సత్యసాయి నగర్, వెంకటసాయి నగర్, సూర్య నగర్ తదితర కాలనీల్లో చైర్మన్ పర్యటించి సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, వీధి లైట్లు, డ్రైనేజీ వంటి సమస్యలను త్వరితగతిన దశలవారిగా పరిష్కరిస్తానని తెలిపారు. మార్నింగ్ వాక్‌లో చైర్మన్‌తో పాటు పర్యావరణ ఇంజినీర్ రాఘవేందర్, స్థానికులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సరితా గౌడ్, మల్లేశ్, రాజేశ్వర్ రెడ్డి, గణేశ్, నర్సింహ, శేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌గూడ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రాధాన్యత నివ్వాలి

**అఖిలపక్ష నాయకుల తీర్మాణం**



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

**షాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** షాబాద్ మండలాన్ని రెండు మండలాలుగా ఏర్పాటు చేయాలనుకున్న తరుణంలో నాగర్‌గూడ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పోతుగల్ గ్రామ అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. షాబాద్ మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తున్న తరుణంలో నాగర్‌గూడను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివారం పోతుగల్ గ్రామంలోని అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నాగర్‌గూడను మండల కేంద్రంగా చేస్తే మిగిత గ్రామపంచాయతీలకు పరిపాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. మిగిత గ్రామాలకు మధ్యలో ఉన్నందున మిగిత గ్రామపంచాయతీలకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. షాబాద్ మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తే నాగర్‌గూడను మండల కేంద్రంగా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అయాబ్, కావలి మాణిక్యం, అడ్వకేట్ బండి ప్రభాకర్, కామరెడ్డి శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



షాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**షాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ముస్లీం పవిత్రదినమైన మిలాద్ ఉన్ నబీ వేడుకలను షాబాద్‌లో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మండలం లోని నాగరకుంట, పోతుగల్, బోడంపహాడ్ తదితర గ్రామాల్లో ముస్లీంలు ర్యాలీలు నిర్వహించి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని మహ్మద్ ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, ముర్తుజా, మాజిద్, అఫ్జల్, షఫీ తదితరులు ఉన్నారు.

**తలకొండపల్లిలో..**



మిలాద్ ఉన్ నబి వేడుకలో పాల్గొన్న ముస్లింలు

**తలకొండపల్లి అక్టోబర్9, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధి లోని వెల్జాల్ గ్రామంలోని జామి మస్జిద్ ముస్లిం యువకులు ఆధ్వర్యంలో మిలాద్ ఉన్‌నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహమాన్, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు జహీరుద్దీన్ ఉప సర్పంచ్ అజిజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత గురువు ఇంతియాత్ మాటాడుతూ మహమ్మద్ ప్రవక్త సర్వమానవ సమానత్వం క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరిఫ్, మహమూద్, దస్తగిరి, ఆరిఫ్, మస్జిద్ కమిటీ సభ్యులు సయిద్, రషీద్, అబ్బాస్, అలీం బాబా, గౌస్, ఖజామైనద్దీన్, జానీ, నయీమ్, జమీర్, ఆసిఫ్, జాఫర్, రఫీక్, రహీంతారద్దీన్, నసీర్, అక్బర్, భారీ ముజీద్, జమీర్, గౌస్, సయిద్, హసీద్, ఆప్తాబ్, ఖయ్యుం, రహీం, సొహెల్ పాల్గొన్నారు.

## అంఖండా క్షేత్రంలో ...



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగు పాడంతో కొనకట్టపై హరివర అంఖండా క్షేత్రంలో ఆదివారం సభ్యులు 1008 కొబ్బరికాయలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృష్యం.కార్యక్రమంలో సదావెంకట్ రెడ్డి, అఖండా ట్రస్టీ సభ్యులు తదితరులున్నారు.

### కాన్షీరాం వర్ధంతి..నాయకులు నివాళి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 78వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు కడుపొల్ల ఈశ్వర్, హరిమోహన్‌రెడ్డి, బండారు రాందాస్ పాల్గొన్నారు.



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ కళాబృందం

## ప్రజల వద్దకు ఆర్టీసీ కళాబృందం

**కొత్తూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను లాభాల దిశగా నడిపించే ప్రయత్నంలో భాగంగా గ్రామాల్లో ప్రజల వద్దకు ఆర్టీసీ కళాబృందం తమ ఆటపాటలతో ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నంలో భాగంగా కొత్తూర్ పురపాలక కేంద్రంలో షాద్‌నగర్ ఆర్టీసీ డీపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో కళాకారులచే ఆటపాటల కార్యక్రమం నిర్వహించింది. ఈకార్యక్రమంలో కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ యాదవ్, వైస్ చైర్మెన్ డోలి రవి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దూర ప్రాంతాలను చేరువ చేస్తూ అవసరాలకు ఆసరాగా చాలా సంవత్సరాలుగా రాష్ట్ర ఆర్టీసీ సంస్థ ప్రజలకు సేవలు అందజేస్తుందన్నారు. ఇతర ప్రైవేట్ రవాణా వాహనాల కంటే ప్రజలకు ఆర్టీసీ ప్రయాణం ఎంతో సురక్షితమైందన్నారు. ఆర్టీసీ ఉద్యోగస్తులకు ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరం ప్రజల సురక్షిత ప్రయాణం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఆటపాటల కళాబృందం గ్రామాల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా తమ కళా ప్రదర్శనలతో తెలియజేప్పే ప్రయత్నం చేశారు. తక్కువ ఖర్చులో ఎక్కువ దూర ప్రయాణాన్ని అందించడం ఆర్టీసీకే సాధ్యమన్నారు. ఆటోలు, ప్రైవేట్ వాహనాలు అజాగ్రత్తతో నడిపి ప్రమాదాలకు గురిచేసే అవకాశం ఉందని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని రక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆర్టీసీ కళాబృందం తదితరులు ఉన్నారు.

## ఇంట్లో చోరీ..బంగారం, వెండి అపహరణ

**కీసర, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** దైవదర్శనానికి ఒకుటుంబం తిరుమలకు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..బండ్లగూడ పరిధి అహ్మద్‌గూడ ప్రజాసాయిగార్డెన్స్ రోడ్‌లోని శివాలయం వీధిలో ఉంటున్న ఎర్రవల్లి శ్రావణ్‌కుమార్ ఈనెల 6వ తేదీన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లారు. దైవదర్శనం అనంతరం ఈనెల 9న ఆదివారం సాయంత్రం 5 గ ంటలకు ఇంటికి చేరుకోగా ప్రధాన తలుపు తాళం పగులగొట్టి ఉండగా లోపలికి వెళ్లి చూడగా పడకగదిలో బీరువా లాకర్ పలిగి ఉన్న స్థితిలో ఉండగా దొంగతనం జరిగిందని కీసర పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు. 12 తులాల బంగారు అభరణాలు, 24 తులాల వెండి సామాగ్రి, కొంత నగదు, ఆర్‌బిఎల్ కార్డు, పాన్ కార్డులను దొంగలు ఎత్తుకుపోయారని బాధితుడు శ్రావణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



చోరీ జరిగిన ఇంట్లో వస్తువులను పరిశీలిస్తున్న పోలీసులు

## సీఐటీయూ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి

**- కేశంపేట ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్**

**షాద్‌నగర్, అక్టోంబర్ 9, (ప్రభాతవార్త) :** బ్రిటిష్ కాలం నాటి నుంచి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం వాటిని కాలరాస్తుందని మహాసభల ఆహ్వాన సంఘం ఛైర్మన్, కేశంపేట ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జగదీష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో సీఐటీయూ జిల్లా మహాసభల గోడ ప్రతికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ హాజరై సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జగదీష్, సీఐటీయూ నాయకులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 15,16వ తేదిలలో కొత్తూరులో జరిగే సీఐటీయూ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చాలా కంపెనీలు కార్మిక చట్టాల ప్రకారం కాకుండా నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్నాయని, కంపెనీలకు కనీసం బోర్డులు సహితం లేవని, ఫైర్ సెఫ్టీలేదని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని, 12 గంటలు పనిచేయిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరిగిన కార్మిక శాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలతో ఏ విధంగా పోరాటం చేయడానికి దిశా నిర్దేశ్యం చేసుకోవడానికే కొత్తూరులో ఈనెల 15, 16వ తేదిలలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, సీఐటీయూ నాయకులు ఎన్.రాజు, ఎ.రవికుమార్, ఎన్.మల్లేష్, నర్సింలు, చంద్రమౌళి, గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనునాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, కెవీపీఎస్ నాయకుడు జంగయ్య, నాట్కో యూనియన్ నాయకుడు ఎన్.మల్లేష్, , సత్యంరెడ్డి, పీర్యానాయక్, శ్రీకాంత్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలు

కొడంగల్ రూరల్, అక్టోబరు, 9 (ప్రభాతవార్త)ః మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేలు పి.నరేందర్‌రెడ్డి,కృష్ణ మోహన్‌రెడ్డి, సర్పంచ్ సయ్యద్ అంజద్, కౌన్సిలర్ మధుసూద న్‌యాదవ్, కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు టి.సాయిలు, చిన్న, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని వారు కోరారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## అధికార పార్టీల బెదిరింపులకు భయపడేది లేదు

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్**

**కొత్తూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని వారి బెదిరింపులకు బెదరమని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గూడూర్ గ్రామాల్లో కాంగ్రెస పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీఆర్‌ఎస్ బీజేపీ పార్టీలు ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేత వారి గ్రామాలకు వెళ్లి వాళ్లకు మనోధైర్యాన్ని కల్పించారు. నిత్యవసర సరుకులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో బీజేపీ ప్రభుత్వం పేదలపై జీఎస్టీ భారాన్ని మోపుతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్లకు తెలిసే విధంగా ప్రచారం చేయాలన్నారు. రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జూడో యాత్రకు సంబంధించి దిశనిర్ధేశం చేశారు. ఈకార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్‌నాయక్, మాజీసర్పంచ్ శ్రీనునాయక్, బుచ్చన్న, గూడూర్ ఉపసర్పంచ్ దయానంద్, తిమ్మాపూర్ పాశం కృష్ణ, మహేందర్, శ్రీను, శివ, సాములయ్య, మల్లాపూర్ వెంకట్‌రెడ్డి, దయాకర్, కొత్తూర్ నర్సింలు, ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, సీతారాం, మక్తగూడ ఉపసర్పంచ్ శేఖర్, సోషల్ మీడియా ఇంచార్జీ దేవేందర్, కుమార్, అనిల్‌గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, రానాప్రతాప్ తదితరులు ఉన్నారు.

## భారీవర్షాలతో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

**బొంరాస్‌పేట్, అక్టోబర్9, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం నుండి వెళ్ళే మూడు మామిళ్ళతాండ, దీప్లానాయక్‌తాండ, బీక్యానా యక్‌తాండలకు వెళ్ళడానికి రోడ్డ సౌకర్యం లేకపోవడంతో తాండ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ బద్దెనాయక్ తెలిపారు. రేగడిమైలారం నుండి తాండలకు వెళ్ళే రోడ్డు మొత్తం భారీ గంతలు ఏర్పాడ్డాయని అయన తెలిపారు. అత్యవసర సమయంలో నిత్యవసరాల కోసం వెళ్ళేందుకు వీలులేకుండా అయిపోయిందని అన్నారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని తాత్కలికంగా మట్టి రోడ్డు పనులను నిర్వహించి రోడ్డును మరమత్తులు చేమలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందర్ నాయక్, వార్డు సభ్యులు జయరాం, చందర్‌నాయక్, పుల్‌సింగ్, సుబ్బయ్య తదితరులు పాల్గోన్నారు.



కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

## కట్టమైసమ్మ వద్ద మొక్కు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండి నియోజకవర్గ ప్రజల కోరిక నెరవేరినందకు ఇబ్రహీంపట్నం కట్టమైసమ్మ అమ్మవారికి అదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్‌ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవారికి కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అకుల యాదగిరి తదితరులు న్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ప్రవహిస్తున్న గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న బిజెపి నాయకులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు 40 సంవత్సరాల తరువాత పూర్తిగా నిండి అలుగు పారుతున్న సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి ఆదివారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జాతీయ కాసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, పోరెడ్డి నర్సింహారెడ్డి, ముత్యాల బాస్కర్, బోసుపల్లి ప్రతాప్, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఇంచార్జీ కొత్త అశోక్ గౌడ్, నాయిని సత్యనారాయణ తదితరులున్నారు.



కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిఎస్పి నాయకులు

## కాన్షీ రాంకు నివాళులర్పించిన నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్9, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో కన్వీనర్ పబ్బతి శ్రీశైలం, తోటపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీ రాం వర్ధంతి సందర్భంగా బిఎస్పి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాన్షి రాం ఈ దేశ రాజకీయాలకు ఒక దిక్సుచి అధికారానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేసి అధికారమనే కాంక్షను బహుజనులకు చూపిన గొప్ప నాయకుడు అని రాబోయే కాలంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో బహుజన జెండా ఎగిరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్షుడు తోటపల్లి మల్లేష్, బొచ్చుపల్లి రవి, గ్రామ అధ్యక్షుడు దప్పు మహేష్, మస్కరాజు, పబ్బతి కుమార్ దుబ్బ కుమార్, మురళి రవి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి అక్టోబర్9, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం నిరుపేద కుటుంబానికి చెందిన పెరుమాల్ల జంగయ్య ఇంటి స్లాబ్ కోసం సిమెంట్, సికులు, కంకర తదితర సామాగ్రిన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు పెరుమల్ల జంగయ్య వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జోతయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రూన్, సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య, వార్డు నెంబర్ వెంకటయ్య, నాయకులు దశరథం, రంగయ్య, మల్లేష్, జంగయ్య, నరసింహ కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

### భవన కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మాడ్గుల, అక్టోబర్09, ప్రభాతవార్త:** మాడ్గుల మండల భవన కార్మికుల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముస్తాపా, ప్రదాన కార్యదర్శిగా నరిసింహ్మా, ఉపాధ్యక్షులుగా ముత్యాలు, పోల్గె శేకర్, గడుసు తానయ్య, సహాయ కార్యదర్శిలుగా జిల్లా నర్సింహ్మా, ఈదయ్య, సిరగోని నర్సింహ్మా. కోశాదికారిగా సైదులు ప్రచార కార్యదర్శిగా భాస్కర్ లను ఎన్నుకున్నారు.

## పంజాబ్‌లో తెలంగాణ బతుకమ్మ సంబరాలు



**మొయినాబాద్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** పంజాబ్‌లో తెలంగాణ బతుకమ్మ సంబరాలు ఘణంగా నిర్వహించారు. పంజాబ్‌లోని మొహాలీ ప్రాంతంలో డాల్ఫిన్ కళాశాలలో తెలంగాణకు చెందిన విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘణంగా నిర్వహిం చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడికి వెల్లినా తెలంగాణ సాంప్రదాయాలు, సాంకృతిని కాపాడే బాధ్యత మాకు ఉందన్నారు, తెలంగాణలో బతుకమ్మ పండుగ అంటేనే ఒక ప్రతేకత ఉందన్నారు. పంజాబ్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ బతుకమ్మ చేసి పూజిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థులు గ్రీష్మా, అమిరామి, సింధు, ఎష్ఎష్వి, ఆధిత్య, అభిషేక్, అబ్దుల్, నవీన్, మణికంఠ, ఫన్ని, ప్రవీణ్ తధితరులు పాల్గోన్నారు,

## నమ్మకంతోనే వ్యాపార వృద్ధి

**ఎస్ఐ సుందరయ్య**

**ఆమనగల్లు, అక్టోబర్09, ప్రభాతవార్త:** వినియోగదారుల విశ్వాసంతోనే వ్యాపార వృద్ధి సాధ్యమని ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య అన్నారు. నాణ్యత ప్రమాణాలు, కాలనుగుణంగా మార్పులు, వినియోగదారుని అభిరుచులు వృద్ధి పెరుగుదలకు దోహదపడుతాయని ఆయన తన అభి ప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రముఖ క్లాత్ మార్చంట్ ఎల్‌విఆర్ వస్త్ర దుకాణంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా విజేతల ఎంపిక కార్యక్రమానికి ఎస్ఐ సుందరయ్య ముఖ్య అతిథిగా హాజరై డ్రా తీసారు. దసరా పండగ పురష్కరించుకుని క్లాత్ మర్చంట్ యాజమాన్యం పున్న రాము, పున్న రాఘవలు వినియోగదారుల కొనుగోలుపై లక్కీ డ్రాలో బహుమతులు ప్రకటించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించి గెలుపొందిన విజేతలకు అందజేశారు. ఈమేరకు ఆదివారం ఎస్ఐ సుందరయ్య డ్రా తీసి విజేతలను ప్రకటించారు. అనంతరం సుందరయ్య మాట్లాడుతూ ప్రస్తుత పోటి ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే వినియోగదారులకు నమ్మకాన్ని కల్గించాలన్నారు. కార్యక్రమంలో పున్న వెంకటేశ్, గజ్జె నిరంజన్, ఆకుల విజయ్, జహంగీర్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## కుక్కలదాడిలో 23 మేకలు మృత్యువాత

**ఆందోళనలో బాధితుడు శ్రీశైలం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** కుక్కలగుంపు మేకలమందపై దాడి చేయగా 23 జీవాలు మృత్యావాత పడిన సంఘటన ఘట్‌కేసర్ మండలంలో చోటుచేసుకుంది. మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన మేకల శ్రీశైలంకు చెందిన మేకలమందపై ఊరకుక్కలు దాడి చేశాయి. శనివారం రా త్రి మేకల దొడ్డికి తలుపువేసి ఇంటికి వెళ్లగా రాత్రి కుక్కలు దొడ్డిలోపకి ప్రవేశించి మేకలపై విరుచుపడ్డాయి. మేకలను కుక్కలు గాయపరచి రక్తం పీల్చడంతో 23 మేకలు చనిపోయాయి. ఆదివారం ఉదయం శ్రీశైలం దొడ్డి వద్దకు వచ్చి చూడగా మేకలు చనిపోయి ఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. మేకలకు కరిచిన గాయాలు ఉండటంతో కుక్కలు దాడి చేసినట్లు తెలిపారు. శ్రీశైలం కుటుంసభ్యులు చేరుకొని చనిపోయిన మేకలను చూసి బోరున విలపించారు. ఈమేరకు మండల పశువైద్యాధికారిణి పద్మినికి సమాచారం ఇచ్చారు. గతంలో కూడా కుక్కలు మేకల మందపై దాడి చేసినట్లు వారు వాపోయారు. మేకల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న తమకు కుక్కల దాడితో దాదాపు లక్ష రుపాయల వరకు నష్టం జరిగిందని తమకు అధికారులు సాయం అందించాలని కోరారు. సర్పంచ్ చిలుగూరి మంగమ్మ సాయిలు, జిల్లా గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షులు మేకల కుమార్, వార్డుసభ్యులు చేరుకొని చనిపోయిన మేకలను పరిశీలించి బాధితుడు శ్రీశైలంను పరామర్శించారు.



కుక్కల దాడిలో మృతి చెందిన మేకలు

## వార్డుసభ్యుల ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ పంచాయతీ పరిధిలోని వినాయకనగర్ వాసులు ఆదివారం బిజెపిలో చేరారు. వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్‌ల ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిల ద్వారా బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సతీమణి జమున, మేడ్చల్ జిల్లా మహిళామోర్చ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శోభారాణిల సమక్షంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువా కప్పి ఆహ్వానించారు. వినాయకనగర్‌కాలనీ యూత్ అధ్యక్షులు పోలు నర్సింగ్‌రావు, భానుచందర్, భాస్కర్‌గౌడ్, చందు, మల్లు, శ్రీకాంత్, అంజనేయులు, రాములు, రమేశ్, భారత్, ప్రదీప్, ప్రవీణ్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు చేరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈకార్య క్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, బసవరాజుగౌడ్ పాల్గొన్నారు.



బిజెపిలో చేరుతున్న ఎదులాబాద్ వినాయకనగర్ కాలనీవాసులుల

## సీఐని సన్మానించిన బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డిని ఆది వారం బిజెపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో సీఐని నాయకులు శాలువాతో సన్మానించారు. ఈసందర్బంగా సీఐకి మిఠాయి తినిపించి బిజెపి పోలీసుల విభాగానికి తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు కొట గిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, కార్యదర్శి ఉదయ్‌కిరణ్, గ్రామశాఖల అధ్యక్షులు ఎర్రోళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

### సహృదయంతో స్పందించిన కౌన్సిలర్

**కొత్తూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక పరిధిలోని కొత్తూర్ నుండి పెంజర్ల వెళ్లే రహదారి ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు కొద్దిదూరం పూర్తిగా గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీంతో కౌన్సిలర్ వీరమోని హేమాదేవేందర్ సహృదయంతో స్పందించి తన సొంత ఖర్చులతో డోజర్ ద్వారా రోడ్డును గుంతలు పూడ్చి చేశారు. అనంతరం మాట్లాడుతూ.... కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు పైఅధికారుల సహాయంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా తన సొంత ఖర్చులతో ప్రజల అవసరాల కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

**LEGAL NOTICE**
(By Order)
**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT HAYATHNAGAR**
**O.S.NO.117 OF 2018**

Between:
Sistla Jayasree @ Bhimana Jayasri ...**Plaintiff**
**AND**
Seetla Jayasri and 5 Others ...**Defendant**

To,
1. Seetla Jayasri, D/o. Dakshsina Murthy Sastry, Aged about 50 years, Occ: Clerk, The Vysya Bank Ltd., R/o. Near Fish Market, Mekalavari Street, Vijaya wada. A.P.
2. Sai Datta Real Estrates, rep, by its Managing Partner, K.Venkataratnam, S/o. Venakateswara Rao, Aged about 59 years, R/o. Plot No.319, Amurtha well Complex, Opp: Yashoda Hospital, Somajiguda Hyderabad.
3. Guturi Savitri, W/o.B.Satyanarayana, Aged about 55 years, Occ: House Wife, R/o. Kondalapuram Village, Sulam Mandalam, Prakasam District, A.P.
4. Mallepamula Sri Devi, W/o. M.S. V.B.Rao, Aged about 56 years, Occ: House Wife, R/o. Panchati 'B' Apartments, Flat No.311, Bhagya nagar Colony, Opp: KPHB Colony, Hyderabad-72.

Take Notice that the above numbered case has been filed against you and the same is stands posted to **27/10/2022** for your appearance. You are directed by the Hon'ble Court to appear before the Court on **27/10/2022 by 10.30** a.m personally or through Counsel or else Orders will be passed by setting you 'exparte'.

Sd/- **A.MADHAVA RAO**
Advocate
#5/34.Durga Nagar, Dilshuk Nagar, Hyderabad- 500060
**COUNSEL FOR PLAINTIFF**

## 33వ వార్డులో సమస్యలపై వినతి



కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

నిజాంపేట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 33వ వార్డులో నెలకొన్న సమస్యలపై కాలనీవాసులు ఆదివారం కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సంబందిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు ప్రజలు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


## మిలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో కార్పొరేటర్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఆదివారం హిమాయత్‌నగర్‌లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని చెపారు. మహ్మద్ ప్రవక్త బోదనలు సమాజానికి గొప్ప అశయాలకు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కొమురం భీం ఆశయాల సాధనకై యువత పాటుపడాలి



కొమురం భీంకు నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: కొమురం భీం ఆశయాల సాదనకై యువత పాటుపడాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కొమురం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నున్న కొమురం భీం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన కొమురం భీం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరాంకు నివాళులు



మాన్యవర్ కాన్షీరాం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దోరపల్లి రమేష్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వరకాలనీ 92వ డివిజన్ రోడ్ నెంబర్1 జివికె మాల్ ఎదురుగా ఉన్న బాబా సాహెబ్ విగ్రహం దగ్గర బిఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మాన్యవర్ కాన్షిరాం 16వ వర్ధం తిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నియోజకవర్గం అధ్యక్షులు దోరపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రధాన కర్యాదర్శి మెట్టు ప్రవీణ్‌కుమార్, మీడియా ఇంచార్జ్ జానకిరామ్, రామకృష్ణ, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొని మాన్యవర్ కాన్షిరాం విగ్రహానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇంట్లో బంగారం, వెండి అపహరణ

కీసర, అక్టోబర్ 9, ప్రభాతవార్త: దైవదర్శనానికి ఓ కుటుంబం తిరుమలకు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ పరిధి అహ్మద్‌గూడ ప్రజా సాయిగార్డెన్స్ రోడ్‌లోని శివాలయం వీధిలో ఉంటున్న ఎర్రవల్లి శ్రావణ్‌కుమార్ ఈనెల 6వ తేదీన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లారు. దైవదర్శనం అనంతరం ఈనెల 9న ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఇంటికి చేరుకోగా ప్రధాన తలుపు తాళం పగులగొట్టి ఉండగా లోపలికి వెళ్లి చూడగా పడకగదిలో బీరువా లాకర్ పలిగి ఉన్న స్థితిలో ఉండగా దొంగతనం జరిగిందని కీసర పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## సిఐని సన్మానించిన బిజెపి నాయకులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డిని ఆదివారం బిజెపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో సీఐని నాయకులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సీఐకి మిఠాయి తినిపించి బిజెపి పోలీసుల విభాగానికి తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్ గౌడ్, రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, కార్యదర్శి ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.







బిలాద్ ఉన్ నబి కార్యక్రమంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి, ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ప్రత్యేక ప్రార్ధనలో కార్పొరేటర్ జితేందర్‌నాద్








వేడుకలో ఎమ్మెల్యే సాయన్న, రాజీవ్‌గాంధీనగర్‌లో మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్, రహ్మత్‌నగర్‌లో మిలాదున్‌నబీ ర్యాలీగా వచ్చే ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతున్న జూబ్లిహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్‌యాదవ్

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**ఘనంగా మిలాద్ ఉన్ నబీ**

**కంటోన్మెంట్..** కంటోన్మెంట్ వార్డు 2,3లలో నిర్వహించిన మిలాద్ ఉన్ నబి వేడుకల్లో టీఆర్‌ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. రెండవ వార్డులో జరిగిన ఉత్సవాల్లో భాగంగా షేర్‌గల్లి గ్రూప్, మూడవ వార్డులోని బాలంరాయి అంబేద్కర్‌నగర్‌లో టిప్పు సుల్తాన్(టీఎస్‌జీ), టి. రాజుసింగ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, మహ్మద్ గఫర్, ఇస్మాయిలన, దేవులపల్లి శ్రీను, సురేష్, రియాజ్, కసీమ్,జానీ, ఇబ్రహిం, సోమయ్యలు పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులకు**

**మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపిన నిజాంపేట మేయర్**

**నిజాంపేట్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ఆదివారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికి మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు విజయలక్ష్మీ, సుబ్బారావు, చిట్ల దివాకర్, గాజుల సుజాత, కాసాని సుధాకర్ ముదిరాజ్,టీఆర్‌ఎస్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, ఎన్ఎంసీ తెరాస పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు ఖాన్, నబి, జహంగీర్, చంద్రగిరి సతీష్, బక్క మల్లేష్ పాల్గొన్నారు.

**ఘనంగా మిలాద్ ఉన్ నబీ**

**అల్వాల్..** ముస్లిం సోదరులు పవిత్ర దినమైన మిలాద్ ఉన్ నబీ అల్వాల్‌లో ఘనంగా జరిగింది. దర్గాలులో ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగింది. మచ్చబొల్లారంలోని దర్గాను స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్ సందర్శించి ప్రార్ధనలు చేశారు. ప్రజలకు పాలు ఖీర్‌ను పంపిణీ చేయడం జరిగింది. అన్ని మతాలకు చెందిన ప్రజలు పండుగలను సుఖ సంతోషాలుతో జరుపుకోవాల్సిన అవసరం ఉందని జితేందర్‌నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం, శ్రావణ్, వెంకటేష్ యాదవ్, చందు గౌస్, పాషా, ఇసాక్, అక్రం, సయ్యిద్ పాల్గొన్నారు.

**మిలాద్ ఉన్ నబీ వేడుకలో ఎమ్మెల్యే సాయన్న**

**అడ్డగుట్ట..** కంటోన్మెంట్ రెండవ వార్డు రసూల్‌పురాలో జరిగిన మిలాద్ ఉన్ నబీ వేడుకలో ఎమ్మెల్యే సాయన్న పాల్గొన్నారు. ఉత్సవాలను అన్ని వర్గాలకు చెందిన ప్రజలు కలిసి మెలిసి జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. బస్తీలో నెలకుని ఉన్న సమస్యలు అన్నింటినికి పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటరీ టిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ నేతలు దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, ముప్పిడి మధుకర్ ఇతరులు పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ..** మహ్మద్‌ప్రవక్త బోధనలైన గాత్రుత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వమానవ సమానత్వం ఐకమత్యం మానవాళికి సదా అనుసరణీయమని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. మిలాదున్‌నబీ పర్వదినం సందర్భంగా రాజీవ్‌గాంధీనగర్, సబ్దార్‌నగర్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ముస్లిం సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సయ్యద్ రియాజ్, హమీద్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

**మహ్మద్ ప్రవక్త బోధనలను గౌరవించాలి..** మహ్మద్ ప్రవక్త బోధనలను ప్రతి ఒక్కరు గౌరవించాలని నవీన్ యాదవ్ అన్నారు. ఆదివారం మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా రహ్మత్ నగర్‌ఔట్‌పోస్ట్ వద్ద స్వాగత వేదికను ఏర్పాటుచేశారు. పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నుంచి ర్యాలీగా వచ్చే ముస్లిం సోదరులకు నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్‌యాదవ్ స్వాగతం పలుకుతూ వారికి మంచినీటి బాటిల్‌లను తినుబండారాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జాఫర్‌ఆలీ, అజ్జు, వషీమ్, ముజ్జు, అనీల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి



కుమ్రం భీమ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రఘు

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించిన మన్యం వీరుడు కుమ్రం భీమ్ అశయాల సాధన కోసం గిరిజనులు కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు పిలుపునిచ్చారు. ఆదివాసీ గిరిజనులకు స్వయం పాలన కావాలని కోరుతూ ఆదివాసీల పక్షాన నిలబడి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు కుమ్రం భీమ్ అని ఆయన కొనియాడారు. భీమ్ 82వ జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్‌పైన ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత రఘు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్యనారాయణ, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి చేరిన శ్యాంసుందర్

కంటోన్మెంట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గంగపుత్ర సంఘం రాష్ట్ర నాయకుడు మద్దెర్ల శ్యాంసుందర్ ఆదివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో వేలాధి మంది కార్యాకర్తలతో కలిసి బీజేపీ పార్టీలో చేరారు. మహేంద్రహిల్స్ సేవామండలి సొసైటీ నుంచి మారెడ్‌పల్లి, చిలకలగూడ, వారాసిగూడ మీదుగా 100 కార్లలో నర్సాపూర్‌కు ర్యాలీతో వెళ్ళారు. ముందుగా సర్దార్ వల్లబాయ్‌పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఊరేగింపుగా తరలివెళ్లారు.

**వార్డుసభ్యుల ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు**

ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ పంచాయతీ పరిధిలోని వినాయకనగర్ వాసులు ఆదివారం బిజెపిలో చేరారు. వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్‌ల ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిల ద్వారా బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సతీమణి జమున, మేడ్చల్ జిల్లా మహిళామోర్చ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శోభారాణిల సమక్షంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువా కప్పి ఆహ్వానించారు. వినాయకనగర్‌కాలనీ యూత్ అధ్యక్షులు పోలు నర్సింగ్‌రావు, భానుచందర్, భాస్కర్‌గౌడ్ చేరారు.

## నీతి, నిజాయితీతో వ్రాసేవాడే నిజమైన కవి

**తెలంగాణ సాహిత్య అకాడమీ తొలిచైర్మన్ డా. నందిని సిధారెడ్డి**



అవిరామం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా. నందినిసిధారెడ్డి, శ్రీరాములు, నాళేశ్వరంశంకరం, ఎ.నరసింహారెడ్డి, వారిక్రిష్ణ

రవీంద్రభారతి, అక్టోబరు 9 ప్రభాతవార్త : కవికి, కవిత్వం వ్రాసేవారికి నిజాయితీ ఎంతో అవసరమని, హరి కవిత్వం అది ప్రస్ఫుటంగా కనబడుతుందని కొనియాడిన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి... మానవ జీవన సంక్షేమం, కవిత్వం కోసం పరితపించేవాడు నిజమైన కవిలక్షణమని, ప్రగతిశీలత, పురోగమ్యం ఉన్నటువంటి కవి ప్రజలు, మనుషులు, వారి జీవితం, జీవన సంక్షేమం కోసం ప్రాములాడుతాడని, ఈ సద్గుణాలన్నీ నక్క హారిక్రిష్ణలో కనిపిస్తాయని సిధారెడ్డి స్పష్టం చేశారు. హారిక్రిష్ణ మాయ కపటంలేని అమాయకుడని, తెలుగువారి హృదయాలకు ఆత్మీయతకు దగ్గరిగానున్న మహాకవి, తెలంగాణతనానికున్న ఆత్మీయత అతనిలో కనబడిందని, కవిత్వాన్ని ఎక్కువగా చూస్తూ అమితంగా ప్రేమించారని అన్నారు. డా. ఏనుగు నరసింహారెడ్డి కవుల రచనలు బాధ్యతాయుతంగా వ్రాయాలని సూచించారు. తెలంగాణ రచయితల సంఘం జంటనగరాలశాఖాధ్యక్షుడు డా. కందుకూరి శ్రీరాములు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. నందిని సిధారెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డా. నాళేశ్వరం శంకరం, మేడ్చల్-మల్కాజ్‌గిరి అదనపు కలెక్టర్, కవి విమర్శకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షురాలు డా. రజని, రచయిత నక్క హారిక్రిష్ణ, డా. బెల్లంకొండ సంపత్‌కుమార్, బందారు హర్షవర్ధన్, పుష్పలత తదితరులతో కలిసి ప్రముఖకవి, సాహితీవేత్త నక్క హారిక్రిష్ణ రచించిన అవిరామం కవిత్వ పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను ఎంతగానో అభినందించారు.

## మునుగోడు ఉప ఎన్నికలో బీసీల గోడు వినిపిస్తాం



సమావేశంలో ప్రసంగిస్తున్న బీసీ రాజ్యాధికార సమితి నాయకులు

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: మునుగోడు ఉప ఎన్నికలలో బీసీల గోడు వివిపించడంతో పాటు, బీసీ ఓటర్ల చైతన్యానికి ఎన్నికను వాడుకుంటామని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ అన్నారు. అవసరమైతే రాజకీయ ఎదుగుదల కోసం నిబద్ధతతో కలిసివచ్చే ఏ పార్టీతోనైనా దోస్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యవర్గసమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దాసు సురేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి బీసీ ముఖ్యనేతలు, కోర్‌కమిటీ సభ్యులు, సలహాదారులు, మద్దతుదా రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజలు, స్థానిక బీసీ ఓటర్ల మూడ్‌ను కనుగోనడానికి ఆ నియోజకవర్గంలో సర్వే నిర్వహిస్తున్నామని, రెండవ, మూడు రోజుల్లో సర్వే నివేదిక రానుందని, స్థానిక బీసీల అభీష్టం మేరకు తాము త్వరలోనే మునుగోడు కేంద్రంగా నిర్ణయాన్ని ప్రకటిస్తున్నా మని అన్నారు. ప్రజాభిప్రాయసేకరణకై బీసీ హెల్ప్‌లైన్ నెంబర్ 7702939996ను మునుగోడు ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో 60శాతంపైగా బీసీల రాజకీయ భవిష్యత్తును నాశనం చేస్తున్న అగ్రవర్ణ రాజకీయ పార్టీల బాగోతాన్ని మునుగోడు కేంద్రంగా బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. బీసీలలో రాజకీయ చైతన్యం నింపడానికి మును గోడు ఉప ఎన్నికను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో బీసీల గోడు వినిపిస్తామని, గడపగడపకు తిరిగి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు తమతో కలిసివచ్చే ఏ పార్టీతోనైనా తాము దోస్తీ చేస్తామని, అందుకు గొంగళి పురుగును సైతం ముద్దాడతా మని తెలిపారు. త్వరలోనే బీసీ రాజ్యస్థాపన గావిస్తామని బహిరంగంగా వెల్లడించారు. బీసీల ఓట్లను కొల్లగొడుతున్న రాజకీయ పార్టీల ఎత్తుగడలను చిత్తు చేస్తూ అంతకుమించిన ప్రతి వ్యూహాలతో త్వరలోనే ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోర్ కమిటటీ సభ్యులు వీజీఆర్.నారగోని, దోనేటి కృష్ణలత, బొమ్మ నరేందర్, లింగాల హరీష్‌గౌడ్, ఊరుగొండ శివ, వాసాల లక్ష్మినారా యణ, బలరామ్, బోనం ఊర్మిల పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చడం ప్రజలకు ఉపయోగం లేదు

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్ జాతీయ పార్టీగా మార్చడం వల్ల ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేదని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు ఆరోపించారు. దేశంలోని ఆయా రాష్ట్రాలలో ఎన్ని సంక్షేమ పథకాలు చేపట్టినప్పటికి అవి తాత్కాలికంగానే ఉంటాయని ప్రజలకు తెలుసునని, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంక్షేమ పథకాలు మారుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉచితంగా విద్య, వైద్యం శాస్త్రీయ పరిష్కారం దిశగా ప్రజల పక్షాన చేసినప్పుడు ఆ నినాదంతో దేశవ్యాప్తంగా ప్రజలు అకాంక్షిస్తారని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారని ఆయన తెలిపారు. దేశానికి ప్రధాన మంత్రి అయినా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన అంతిమంగా ప్రజలే విజేతలన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు పాలించినప్పటికి ప్రజల తీర్పుకు ఆ పార్టీలకు మనుగడ లేకుండా పోతున్నాయని 8 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువతకు 7 సంవత్సరాలుగా నోటిఫికేషన్‌లు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును అందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి రాష్ట్రం నుంచి ఆనేక మంది వలసలు వెళుతున్నారని చెప్పారు. ఇప్పటికైన కెసిఆర్ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చినందువల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు, పార్టీ లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలు తెలియజేయాలని రఘు ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఈదమ్మ, మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 9, ప్రభాత వార్త : సనత్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌లో గల శ్రీ ఈదమ్మ, మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా సుభాష్‌నగర్‌లో మంత్రి పర్యటించిన సమయంలో స్థానిక ప్రజలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆ హామీలో భాగంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగత నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, సుభాష్‌నగర్ కాలనీ అధ్యక్షులు బాలరాజ్, లక్ష్మీనా రాయణ, గణేష్, చక్రవర్తి, ప్రవీణ్, అనీల్, పుష్పలత, తార, సుశీల, పార్వతమ్మ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 78వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వర్గీయ మాన్యవర్ కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్ (చిన్న) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి అంబేద్కర్, కాన్షీరాంలు అందించిన సేవలు చిరస్మరణీయమని వారి ఆశయాలకు అనుగుణంగా యువత నడచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం ఛైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు కడుపొల్ల ఈశ్వర్, హరిమోహన్‌రెడ్డి, బండారు రాందాస్, నప్పల్‌గిరి, వెంకటేశ్వరావు, మహంకాళీ, మధుసూధన్, నర్సింగ్‌రావు, అంజయ్య, అనిల్, మహిపాల్, గణేశ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ, ముస్లీం మహిళలను అణిచివేసేందుకే హిజాబ్ అంశాన్ని తెరపైకి తెచ్చారు

**దేశంలో మోదీ పాలనలో ముస్లీంలందరు అభద్రతాభావంతో ఉన్నారు : ప్రఖ్యాత రచయిత్రి అరుంధతిరాయ్**




బాలగోపాల్ రచించిన ' 'కోర్టు తీర్పులు-సామాజిక న్యాయం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రఖ్యాత రచయిత్రి అరుంధతిరాయ్

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: దేశంలో నిజాయితీ లేని మనుషులను తయారు చేయడమే లక్ష్యంగా ఫాసీజం విధానాలను పాలకులు అమలు చేస్తున్నారని ప్రఖ్యాత రచయిత్రి అరుంధతిరాయ్ అన్నారు. సమాజంలో ఫాసిస్ట్ విధానాలే సరైనవనే వాదన వినిపించేందుకు నియంతృత్వాన్ని కూడా ప్రత్యేక ఉద్యమంలా తీసుకెళ్తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆమె ఘాటుగా విమర్శించారు. దేశంలో మోదీ పాలనలో ముస్లీంలందరు అభద్రాభావంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇదే విధంగా నిరంకుశంగా వ్యవహరిస్తారని, ప్రజలు భయపడవద్దని, చిన్న చిన్న ఉద్యమాలతో పాటు వీధిలో జరిగిన ఆందోళనలు కూడా నేడు చాలా ముఖ్యమని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హక్కుల నేత బాలగోపాల్ 13వ వర్ధంతి సందర్భంగా హిందూత్వ, రాజ్యాంగ విలువలు క్షిణించడం, మన ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించాల్సిన అంశంపై ఏర్పాటు చేసిన సభలో ఆమె ఫాసిస్ట్ క్షణం అంశంపై మాట్లాడారు. వేదిక కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన సభలో అరుంధతిరాయ్ మాట్లాడుతూ 1960 నుంచి వచ్చిన కార్మిక, పర్యావరణ తదితర ఉద్యమాల గురించి ప్రస్తావించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం హిందుత్వభావాలను మధ్యతరగతిపై ఏ విధంగా భావనను జొప్పించి రకరకాల పద్ధతులను ప్రచారం చేస్తోందని అన్నారు. చాలా పోరాటాలు, ప్రజలు ప్రభుత్వానికి బాలగోపాల్ లాంటి మేధావులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలు చేసిందేమిలేదని, ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారనని, ప్రభుత్వం తన ధోరణిలో ముందుకు పోతోందని అన్నారు. న్యాయస్థానాల్లో కూడా రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులను కాపాడేందుకు నియంతృత్వ విధానాలకు కుల,మతాలను జోడిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో లక్షలాది మంది ప్రజలను రోడ్లపై నడపడానికి కూడా అనుమతి లేకుండా చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో పరోక్షంగా భాగస్వామి కావడం వల్లనే 8ఏళ్ళకాలానికే ఆధాని 8బిలియన్ డాలర్ల నుంచి 139 బిలియన్ డాలర్ల ఆధాయానికి ఎదిగారని తెలిపారు. ఇదే వరుసలో రానున్న రోజుల్లో అమిత్‌షా కుమారుడు రానున్నట్లు పేర్కొన్నారు. 2014లో అధాని విమానంలో వచ్చిన మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారని గుర్తు చేశారు. అధాని అనే వ్యక్తి ప్రభుత్వానికి చెందిన వ్యక్తిగా ఫోకస్‌చేయడం కోసమే అధాని విమానం ద్వారా వచ్చారని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో బిఎండబ్ల్యూకి ఎడ్లబండికి పోటీ నడుస్తోందని వ్యాఖ్యానించారు. బిఎండబ్ల్యు అన్ని ప్రాంతాలోన్లకి వెళ్ళడం సాధ్యం కాదని, కానీ ఎడ్లబండి ద్వారా అన్ని ప్రాంతాలకు వెళ్లవచ్చున్నారు. అందుకు సామాజిక, విప్లవ శక్తులు మరింత అకుంఠిత దీక్షతో ప్రజల మధ్య పనిచేయాలన్నారు. ఆలిండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ జాతీయ కార్యదర్శి క్లిఫ్టన్ డి రాజోరియా మాట్లాడుతూ మోదీ అనే వ్యక్తి ఫాసీజం భావజాలానికి ఫేస్ లాంటివారన్నారు. మోదీ ప్రధాని అయ్యాకా.. దేశంలో అన్నివర్గాల వారు అణచివేతకు గురవుతున్నారని అన్నారు. మానవ హక్కుల వేదిక నేత జాహా ఆరా, వేదిక రాష్ట్రాల కన్వీనర్ జీవన్‌కుమార్ పాల్గొన్నారు.